## పశు యజమానులపై చర్యలు తీసుకోవాలి

బోథ్, జూలై 1 : పట్టణంలో పశువులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, పంట చేనుల్లో పంటలను నాశనం చేస్తున్నాయని సంబంధిత పశు యజమానులపై చర్యలు తీసుకోవాలని సోమవారం పట్టణ వాసులు, రైతులు ఎంపీడీవో రమేశ్‌కు, గ్రామపంచాయతీలో వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఇక్కడ పట్టణ వాసులు, రైతులు ఉన్నారు.

## రాథోడ్ కుటుంబాన్ని పరామర్శించిన సీతక్క



ఉట్నూర్: మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఉట్నూర్, జూలై1: మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క సోమవారం ఉట్నూర్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన సతీమణి సుమన్‌బాయి, రితేశ్‌ను ఓదార్చారు. ఆమె వెంట ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్, ఆత్రం సుగుణ, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గిరిజన ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

ఉట్నూర్, జూలై 1: గిరిజన ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా వచ్చిన మంత్రి సీతక్కకు స్థానిక కుమ్రంభీం కాంప్లెక్స్‌లో వినతిపత్రం ఇచ్చారు. ఉద్యోగోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

## గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఎదులాపురం, జూలై 1 : ఇటీవల నూతనంగా చేరిన గ్రామీణ తపాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం సమావేశ మందిరంలో 26వ ద్వైవార్షిక సంయుక్త డివిజనల్ కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూనే వాటి పరిష్కారమార్గాలు తెలిపారు. సమావేశంలో నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు వెంకటరమణ, జిల్లాలోని ఆయా ప్రాంతాల తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీపీ, ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం

తాంసి, జూలై 1: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ కాలం ముగిస్తుండడంతో వారికి వీడ్కోలు సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చర్యలు

నార్నూర్, జూలై 1 : దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య విస్తరణాధికారి పవార్ రవీందర్ అన్నారు. సోమవారం గాదిగూడ మండలం మేడిగూడలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి రక్త నమూనాలు సేకరించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్ష నిర్ధారణ అనంతరం వ్యాధి లక్షణాలు కనిపిస్తే మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాపురావ్, వైద్య సిబ్బంది సురేశ్, దుర్పతాబాయి పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

- నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి
- వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం

సోన్, జూలై 1: భవిష్యత్ తరాల కోసం తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి అన్నారు. 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్మల్ మండలం కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో గజానాన్, ఎంపీటీసీ విలాస్, ఏపీఎం బోసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఆయా పాఠశాలలో...**

నిర్మల్, సోన్ మండలాల్లోని ఆయా గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**సారంగాపూర్ మండలంలో..**

సారంగాపూర్, జూలై 1: మండలంలోని జామ్, ధని, పలు గ్రామాల్లో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 2,450 మొక్కలు అధికారులు, ప్రజాప్రతినిధులు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, ఏపీవో లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సోన్: విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి



పెంబిలో మొక్కలు నాటుతున్న అధికారులు

**తానూర్ మండలంలో..**

తానూర్, జూలై 1 : కోలూర్ గ్రామంలోని క్రీడాప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, రైతు వేదికల వద్ద మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సమద్, ఎంపీవో మోహన్‌సింగ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సహేందర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కుంటాల, జూలై 1: హరిత వన మహోత్సవం సందర్భంగా కుంటాలలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గజ్జారాం, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రహీం, ఏడీఏ వీణ, ఏపీవో నవీన్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పెంబి, జూలై 1: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీపీ భూక్యా కవిత అన్నారు. మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో రత్నాకర్ రావు, ఏపీవో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



తానూర్ : కోలూర్ క్రీడా ప్రాంగణం వద్ద మొక్కలు నాటుతున్న అధికారులు



కుంటాలలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ గజ్జారాం, అధికారులు

## ఉరేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

సోన్, జూలై 1: నిర్మల్‌లోని శ్రీ గండి రామన్న దత్త సాయిబాబా ఆలయం విశ్వనాథ్‌పేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఆలయ సమీపంలోని గుట్ట ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెళ్లి పరిశీలించగా మృతుని వివరాలు తెలియరాలేదు. అతని వయసు 30 నుంచి 35 సంవత్సరాల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా తెలిస్తే 87126 59515, 8712659514 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు ఒకరి మృతి

లక్ష్మణచాంద, జూలై 1 : లక్ష్మణచాంద మండలం నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామానికి చెందిన దేశబోయిన పోశెట్టి సోమవారం ఉదయం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వల చుట్టుకొని చెరువులో మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రోజు నుంచి కొత్త చట్టాలు అమలు కావడంతో నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ఎస్డీపీవో గంగారెడ్డి ఆదేశాల మేరకు సెక్షన్194(1) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమలత తెలిపారు.

## వ్యవసాయ బావిలో పడి బాలుడు మృతి

దస్తురాబాద్,జూలై 1 : ఇంటి అవసరాలకు నీటిని సరఫరాను చెద్దామని వెళ్లి పుట్‌బాల్‌లో నీళ్ళు పోసే సమయంలో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఎంబడి రాజ్‌కుమార్(13) మృతి చెందిన ఘటన మండలంలోని మల్లాపూర్ గొండ్ గూడెంలో చోటు చేసుకుంది. ఇన్‌చార్జి ఎస్ఐ శంకర్ వివరాల ప్రకారం...మండలంలోని మల్లాపూర్ గొండుగూడెం గ్రామానికి చెందిన ఎంబడి లావణ్యమల్లేశ్ దంపతులకు చెందిన చిన్న కుమారుడు ఎంబడి రాజ్‌కుమార్(13) ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు వాళ్ల ఇంటి వెనుకాలలోని పెరడులో ఉన్న వ్యవసాయ బావి నుంచి ఇంటి అవసరాలకు వాడుకోవడానికి బావ కుతూరు అయిన ఎంబడి అఖిలతో కలిసి బావి దగ్గరకు వెళ్లాడు.బావి మోటారులోని పుట్‌బాల్‌లో నీరు పోసి,ఆన్ చేసి ఉండగా ప్రమాదవశాత్తు అక్కడ ఉన్న ఒడ్డుపై కాలు జారీ వ్యవసాయ బావిలో పడిపోయి మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ తెలిపారు.

## బైక్ మీద నుంచి పడి వృద్ధురాలు మృతి

ఖానాపూర్ రూరల్, జూలై 1: ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామం వద్ద బైక్ మీద నుంచి పడి ఓ వృద్ధురాలు మృతి చెందిందని ఎస్ఐ లింబాద్రి తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. మామడ మండలానికి చెందిన మేకల లక్ష్మి అల్లుడి జంగా చంద్రయ్యతో కలిసి జన్నారం మండలం ఇందనపల్లి గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి వచ్చే క్రమంలో చంద్రయ్య అతివేగంగా అజాగ్రత్త బైకును నడపడంతో ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు కొడుకు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

నిర్మల్ అర్బన్, జూలై 1: నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో 50 శాతం ఫీజు రాయితీని కల్పించాలని కోరుతూ సోమవారం టీయూడబ్ల్యూజే నిర్మల్ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో డీఈవో రవీందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఇక్కడ యూనియన్ సభ్యులు ఉన్నారు.

## వైద్యుల సేవలు అమోఘం

భైంసా, జూలై 1 : వైద్య వృత్తిని ఎంచుకొని సేవ చేస్తున్న డాక్టర్ల సేవలు అమోఘమని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపై ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలని, అదేవిధంగా రోగులు సైతం వైద్యుల పట్ల విశ్వాసాన్ని కలిగి ఉండాలని అన్నారు. వైద్య రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# రైతు భరోసాపై ప్రత్యేక మహాజన సభ



తాంసి: మాట్లాడుతున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్

తాంసి, జూలై 1 : తాంసిలోని వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ధనుంజయ్ అధ్యక్షతన సోమవారం ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా పథకంపై మండలంలోని పలు గ్రామాల రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. రైతులు 10 ఎకరాల వరకు రైతుభరోసా అందించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఈవో కేశవ్, ప్రత్యేకాధికారి ముజాఫర్, కార్యవర్గ సభ్యులు మునిగెల నర్సింహులు, చంద్రన్న, కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కుంటాల, జూలై 1 : మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం అధ్యక్షతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై అభిప్రాయాలు సేకరించి కార్యక్రమం నిర్వహించారు. రైతులు రైతు భరోసాయాన్ని 10 ఎకరాల వారికి ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జారాం, ఏడీఏ వీణ, ఏవో సోమలింగా రెడ్డి, ప్యాక్స్ సెక్రటరీ నాగభూషణ్, అధికారులు పాల్గొన్నారు.



కుంటాల : మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం

# ఘనంగా వైద్యుల దినోత్సవం



ఎదులాపురం: కేక్ కట్ చేస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, ఐఎంఏ సభ్యులు, వైద్యులు

ఎదులాపురం, జూలై 1 : ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆడిటోరియంలో ఇండియన్ మెడికల్ ఆసోసియేషన్ దస్నాపూర్ శాఖ, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాల కేంద్రం చిన్నరులు చేసిన నృత్యాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రక్తదానం చేశారు. అనంతరం వైద్యులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్లు అశోక్, శ్యామ్ ప్రసాద్, సభ్యులు డాక్టర్లు ఇద్రిస్‌అక్బనీ, శిరిష్, సుమలత, రమ, న్యాయవాది భావన, సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

**బోథ్‌లో ..**

బోథ్, జూలై 1 : నాగభూషణం పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్ శైలజ, తదితరులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కిశోర్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్నూర్, జూలై 1 : నార్నూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది వైద్యాధికారి రాంబాబును శాలువాతో సన్మానించారు. కేక్ కట్ చేసి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో లక్ష్మి, హెచ్‌ఈవో చౌహాన్ నాందేవ్, పీహెచ్ఎన్‌వో సుశీల, హెల్త్ సూపర్‌వైజర్ సత్తవ్వ, రాజమ్మ, చౌహాన్ చరణ్‌దాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చోడ, జూలై 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ సాగర్‌ను వైద్య సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాథోడ్ కైలాష్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

**సోనాల పీహెచ్‌సీలో ..**

బోథ్, జూలై 1 : సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే నిర్వహించారు. డాక్టర్ నవీన్ రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సునీత, సూపర్‌వైజర్ నర్సింహాస్వామి, ఎంఎల్ హెచ్‌వీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**వైద్యులకు ఘన సన్మానం**

నిర్మల్ చైన్‌గేట్, జూలై 1 : నిర్మల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. వైద్య వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్యులు మురళీధర్, ఎం రాంచంద్రారెడ్డి, అమరేశ్వర్, సరోజను శాలువాలతో సన్మానించారు. డాక్టర్లను ప్రజలు ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కూనింటి చంద్రమోహన్‌రెడ్డి, చైర్మన్ నేరెళ్ల హనుమంతు, క్లబ్ సభ్యులు డాక్టర్ యూ కృష్ణంరాజు, కార్యదర్శి మేకల శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి లక్ష్మీనారాయణ గౌడ్, లయన్స్ క్లబ్ రీజియన్ సెక్రటరీ వట్టిమల్ల నర్సయ్య, జోన్ చైర్మన్ లక్కడి రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



నిర్మల్‌చైన్‌గేట్ : వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



నార్నూర్ : కేక్ కట్ చేస్తున్న వైద్యాధికారి రాంబాబు



ఇచ్చోడ: డాక్టర్ సాగర్‌ను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325755

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677


## బోథ్-నిగిని బస్సు ప్రారంభం



బస్సుకు తోరణాలు కడుతున్న గ్రామస్తులు

బోథ్, జూలై 1 : బోథ్–నిగిని మధ్యలో నడిచే బస్సును సోమవారం నిర్మల్ ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. బోథ్ నుంచి నిగిని వరకు ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రిప్పులు నడిచే విధంగా సమయానుసారం రూపొందించారు. డ్రైవర్, కండక్టర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న

బోథ్, జూలై 1 : రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల్లో తమ పంట రుణాన్ని వెంటనే విడుదల చేసి రైతులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు మారుతి, అంబాజీ, భూమన్న, సుంగన్న, నారాయణ పాల్గొన్నారు.

## పంట సాగు వివరాలు నమోదు

బోథ్, జూలై 1 : కౌఠ(బీ), సోనాల గ్రామాల్లో సోమవారం వ్యవసాయ విస్తీర్ణాధికారులు పంట సాగు వివరాలు నమోదు చేశారు. క్షేత్రస్థాయిలో పొలాల్లో సాగు చేస్తున్న పత్తి, సోయా, కంది, మక్క పంటల వివరాలు పరిశీలించి రికార్డులో నమోదు చేశారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు సంతోష్, వాజిద్ పంట సాగు వివరాలు నమోదు చేశారు. వారి వెంట రైతులు ఉన్నారు.

## ఏఈకి గ్రామస్తుల వినతి

ముథోల్, జూలై 1 : అధిక విద్యుత్ బిల్లులు వస్తున్నాయని సోమవారం ముథోల్ గ్రామస్తులు ఏఈ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఉద్యోగి విద్యుత్ మీటర్ల ఉన్న రీడింగ్ ఓ విధంగా, విద్యుత్ కరెంట్ బిల్లుపై చీటీపై మరో రీడింగ్ ఉండడంపై గ్రామస్తులు మండిపడ్డారు. దీంతో అధిక విద్యుత్ బిల్లులు రావడంతో అన్యాయం జరుగుతుందన్నారు. గతంతో సదరు ప్రైవేట్ ఉద్యోగి పదుల సంఖ్యలో మీటర్ రీడింగ్‌కి తన ఇష్టానుసారంగా బిల్లును నమోదు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఉద్యోగిని విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఏఈ ప్రైవేట్ ఉద్యోగిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో సుదర్శన్, ఎజాజోద్దీన్, సుభాష్, గ్రామస్తులు ఉన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్, జూలై 1: దివ్యాంగులకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు చేయాలని దివ్యాంగుల ఐక్యవేదిక అధ్యక్షుడు శంకర్ అన్నారు. సోమవారం ఉట్నూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు 2016 చట్టం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ప్రతి రంగంలో ఐదు శాతం రిజర్వేషన్, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు భీంబాయి, రాజమణి, సంజీవ్ కుమార్, నరేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

తలమడుగు, జూలై 1 : హైదరాబాద్‌లో ఈనెల 15న నిర్వహించే లేబర్ కమిషనరేట్ కార్యాలయ ముట్టడిని భవన నిర్మాణ కార్మికులు విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేశ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని లేబర్ కమిషనర్, డీసీఎల్, ఏసీఎల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంక్షేమ బోర్డులో జరుగుతున్న జాప్యంను అరికట్టేందుకు కార్మికులందరూ ధ్వజమెత్తాలన్నారు. సమావేశంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు వినతి

తానూర్, జూలై 1 : గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో సోమవారం ఎంపీడీవో అబ్దుల్ సమద్ వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ పారిశుధ్య కార్మికులు మానిక్ పవార్, గంగాధర్, లక్ష్మణ్, నగేశ్, కాలీదాస్, గోవింద్ ఉన్నారు.

## ఉదారత చాటుకున్న అధ్యాపకులు

తాంసి, జూలై 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న బీ శ్రీనివాస్ ఉదారతను చాటుకున్నారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు రూ.15 వేల విలువ గల బ్యాగులు, నోట్‌బుక్‌లు అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందజేసే పాఠ్య పుస్తకాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ అధ్యాపకుడిని అభినందించగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సింగాపూర్ పెద్దమ్మ తల్లి పండుగ

ఖానాపూర్ రూరల్, జూలై 1: ఖానాపూర్ మండలం రాజురా, సింగాపూర్ గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి పండుగను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి అభిషేకములు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందునాయక్ తండా, బావపూర్ ఆర్, బావపూర్, సింగాపూర్, రాజురా గ్రామస్తులు తరలి వచ్చారు. భక్తులు డప్పు చప్పులు, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారి లింగన్న, బొంత భూమేశ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.


## వర్షాలు కురవాలని పూజలు



గంగనీళ్లతో వెళ్తున్న దుకాణాల సిబ్బంది

భైంసా, జూలై 1 : వర్షాలు కురవాలని భైంసాలోని సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ దుకాణాల ఆధ్వర్యంలో సోమవారం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. గంగనీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం గాంధీగంజ్‌లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ దుకాణాల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ రజోత్సవాలు



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎదులాపురం, జూలై 1 : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ రజోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కదరపు ప్రవీణ్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్‌లోని పాత అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు చలో హైదరాబాద్‌కు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ రజోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి నడికుంటే పెంటన్న, పట్టణాధ్యక్షుడు దర్శనాల గంగన్న, జిల్లా అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు

తాంసి(భీంపూర్), జూలై 1 : దుకాణాల్లో గుట్కా విక్రయించడం నేరమని, ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కలీం దుకాణాదారులను హెచ్చరించారు. సోమవారం భీంపూర్ మండలం కరంజి గ్రామంలో దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నిర్మల్ అర్బన్, జూలై 1 : గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలు, వసతి గృహాల్లో ముక్కపట్టిన బియ్యంతో భోజనాన్ని వండడంతో విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఎక్కడైతే నాణ్యమైన బియ్యంలేవో అక్కడ అధికారులు తక్షణమే స్పందించి నాణ్యమైన బియ్యాన్ని అందించాలని అన్నారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన ప్రిన్సిపాల్‌గా వీరస్వామి

ఎదులాపురం, జూలై 1 : సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ ఎఫ్ఏసీగా కోట వీరస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సంజయ్ గాంధీ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా మూడున్నర సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న వీరస్వామిని ఇన్‌చార్జి బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. కళాశాల విభాగాధిపతులు రాజ్‌కుమార్, రాజన్న, సుజయ్, క్రాంతికుమార్, పరిపాలన అధికారి రాజేశ్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్మశాన వాటిక ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోండి

నిర్మల్ అర్బన్, జూలై 1 : నిర్మల్‌లోని గొల్లపేట్ కాలనీలోని సీతాసాగర్ చెరువు కట్ట కింద గల శ్మశాన వాటిక రెండెకరాల స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ కాలనీ వాసులు పోశెట్టి, సుధాకర్, శ్రీనివాస్, జగదీశ్ ఉన్నారు.